క్లుప్తంగా...

నేడు కరెంటు ఉండని ప్రాంతాలు

ఉప్పల్: ఉప్పల్ రాఘవేంద్రకాలనీ 11 కేవీ ఫీడర్ మరమ్మతులు, చెట్ల కొమ్మలు కటింగ్ ఉండటం వల్ల మంగళవారం బ్యాంక్ కాలనీ, ప్రశాంత్‌నగర్, బీరప్పగడ్డ, సాయిరాంనగర్, ఈస్ట్ కళ్యాణపురి, శ్రీగిరి కాలనీ తదితర ప్రాంతాల్లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏడీఈ బాలకృష్ణ తెలిపారు. 11 కేవీ బ్యాంక్ కాలని ఫీడర్ మర్మతుల కారణంగా మంగళవారం మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ప్రశాంత్‌నగర్, రోడ్డు నంబర్ 1, 2, బ్యాంక్ కాలనీ, బీరప్పగడ్డ, లిటిల్ ఫ్లవర్ పాఠశాల వెనుక రోడ్డు, ఎస్‌బీహెచ్ కాలనీలో విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు.

చర్లపల్లిలో ఎమ్మెల్యే పాదయాత్ర



చర్లపల్లిలో ఓ మహిళను అడిగి సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే సుభాష్‌రెడ్డి

కాప్రా: నమస్తే ఉప్పల్ కార్యక్రమంలో భాగంగా మీ కోసం మీ ఎమ్మెల్యే పేరుతో ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి చేపట్టిన పాదయాత్ర సోమవారం చర్లపల్లి డివిజన్‌లో కొనసాగింది. అంబేడ్కర్‌నగర్, విద్యామారుతీనగర్, జేఎస్ఎన్‌యూఎంవీఆర్ కాలనీ, చర్చికాలనీ, నేతాజీనగర్, చిన్నచర్లపల్లి, గాంధీనగర్, వెంకట్‌రెడ్డికాలనీ, మధుసూదన్‌రెడ్డి కాలనీ, మసీదు చర్లపల్లి, భరత్‌నగర్‌లో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికులను పలకరిస్తూ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కాసం మహిపాల్‌రెడ్డి, ధన్‌పాల్‌రెడ్డి, జౌండ్ల ప్రభాకర్, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

కాలనీ సమస్యలను పరిష్కరించాలని వినతి



కమిషనర్‌కు వినతి ప్రతం అందజేస్తున్న కార్పొరేటర్

బోడుప్పల్: 5వ డివిజన్ పరిధిలోని ఎస్ఐఎస్ కాలనీలోని సమస్యలు పరిష్కరించాలని కోరుతూ స్థానిక కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి కమిషనర్ వేణుగోపాల్‌రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. సమస్యలను వెంటనే పరిష్కరించి కాలనీవాసులకు ఇబ్బందులు లేకుండా వినతి పత్రంలో కోరారు. తిరుపతిరెడ్డి, పబ్బు సత్యనారాయణ, భిక్షమాచారి, సత్యనారాయణ, మల్లయ్య, బాలాజీ నాయక్ తదితరులు ఉన్నారు.

తహసీల్దార్ కార్యాలయం వద్ద బీజేపీ ధర్నా



బీజేపీ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా

మేడిపల్లి: మేడిపల్లి మండల పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్‌లో కేంద్ర ప్రభుత్వ నిధులతో నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇళ్ల కేటాయింపులో అర్హులైన లబ్ధిదారులకు కాకుండా లాటరీ ద్వారా కేవలం అధికార పార్టీ నాయకులు సూచించిన వారికే ఇళ్లను కేటాయించారని, తక్షణమే వాటి రద్దు చేసి అర్హులైన లబ్ధిదారులకు కేటాయించాలని బీజేపీ పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ తరపున సోమవారం మేడిపల్లి మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో పీర్జాదిగూడ కార్పొరేషన్ అధ్యక్షుడు నమిలి కొండ అనిల్‌రెడ్డి, కొంపల్లి మోహన్‌రెడ్డి, వేముల నరేందరావు, సుదర్శన్‌రెడ్డి, బండారు పవన్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి, చింతరంజన్ రెడ్డి, శ్రీసుధా, జహీదా బేగం, గీతారాం తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ ఉప్పల్ మేనేజర్‌గా శ్రీనివాస్



మేడిపల్లి: ఆర్టీసీ ఉప్పల్ మేనేజర్‌గా శ్రీనివాస్ సోమవారం ఉద్యోగ బాధ్యతలను చేపట్టారు. ఆర్టీసీ ఉప్పల్ డిపో మేనేజర్‌గా విధులు నిర్వర్తించిన యం.మురళీధర్‌రెడ్డి హెచ్‌సీయూ డిపోనకు బదిలీపై వెళ్లడంతో ఆయన స్థానంలో గద్వాల్ డిపో మేనేజర్‌గా పనిచేసిన హెచ్.శ్రీనివాస్ బాధ్యతలు చేపట్టారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ సంస్థ అభివృద్ధే లక్ష్యంగా నిరంతరం కృషి చేయడంతో పాటు ప్రయాణికులకు మెరుగైన రవాణా సౌకర్యాన్ని కల్పించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

నరకానికి రహదారి..





ఉప్పల్- వరంగల్ జాతీయ రహదారిపై దుస్థితి



ఉప్పల్: వామ్మో.. వరంగల్ రహదారి అంటూ ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఘట్‌కేసర్ వరకు ఎన్నో కాలనీలవాసులు ఈ రహదారిపై నిత్యం నరకం అనుభవిస్తున్నా పట్టించుకునే వారే కరువయ్యారు. హామీలు ఇచ్చి.. ఆ తర్వాత పత్తాలేకుండా పోతున్న వారిపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఏళ్ల తరబడి నిత్యం నరకం అనుభవిస్తున్నా నాయకుల్లో చలనం కరువైంది. వేల కోట్ల నిధులు అభివృద్ధికి ఖర్చు చేస్తున్నామంటూ గొప్పలు చెప్పుకుంటున్న వారు ఇటువైపు ఎందుకు చూడటం లేదని ప్రశ్నిస్తున్నారు. సోమవారం సాయంత్రం కురిసిన భారీ వర్షానికి ఇటు వరద, బురదతో పాటు ట్రాఫిక్ కారణంగా వాహనదారులు, ఆయా కాలనీల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

దివ్యాంగుడికి బైక్ అందజేత



వేముల రమేష్‌కు బైక్ అందజేస్తున్న బండారి లక్ష్మారెడ్డి

కాప్రా: మంత్రి కేటీఆర్ పుట్టినరోజు సందర్భంగా గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా ఓ వికలాంగుడికి బీఎల్ఆర్ ట్రస్ట్ చైర్మన్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బండారి లక్ష్మారెడ్డి బైక్‌ను సోమవారం సైనిక్‌పురిలో అందజేశారు. మల్లాపూర్ డివిజన్ సుభాష్‌నగర్‌కు చెందిన వేముల రమేష్ దివ్యాంగుడు. నడవలేని స్థితిలో ఉన్నానని, ఓ వాహనం ఇప్పిస్తే ఏదైనా పని చేసుకుంటూ జీవనం సాగిస్తానని బండారి లక్ష్మారెడ్డికి విన్నవించుకున్నాడు. దీంతో స్పందించిన బీఎల్ఆర్ రమేష్‌తో పాటు నియోజకవర్గంలో ఇబ్బంది పడుతున్న వారికి 10 బైకులను బుక్ చేశారు. మొదటి బైక్‌ను మంత్రి కేటీఆర్ పుట్టిన రోజు సందర్భంగా రమేష్‌కు అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ.. అంగవైకల్యంతో ఇబ్బంది పడుతున్నా ఎవరూ ఆదుకోలేదని, బీఎల్ఆర్‌ను కలిసి తన బాధను విన్నవించుకోవడంతో తక్షణమే స్పందించి గిఫ్ట్ ఏ స్మైల్ కింద బైక్ ఇప్పించినందుకు కృతజ్ఞతలు తెలిపాడు. కార్యక్రమంలో కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి, కొమురవెల్లి దేవస్థానం డైరెక్టర్ మల్లేష్ యాదవ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్, కటార్ల భాస్కర్, బీఎల్ఆర్ ట్రస్ట్ ప్రతినిధులు, అనుచరులు భైరి నవీన్‌గౌడ్, భైరి భాస్కర్ గౌడ్, ఇంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్ జన్మదిన వేడుకలు

మల్కాజిగిరి: మల్కాజిగిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో టీఆర్ఎస్ సర్కిల్ అధ్యక్షుడు పిట్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కేక్ కట్ చేసి సందడి చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు ప్రేమ్ కుమార్, మేకల సునీతాయాదవ్, మీనారెడ్డి, శాంతిరెడ్డి, సబితాకిషోర్, నాయకులు జగదీష్‌గౌడ్, పరశురామిరెడ్డి, జీఎస్వీ సతీష్‌కుమార్, గుండా నిరంజన్, రాముయాదవ్, సత్యమూర్తి, నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.



కేటీఆర్ జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్‌రావు

చెక్కుల పంపిణీ

హబ్సిగూడ: పేదల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి అన్నారు. కాప్రా మండలానికి చెందిన వారికి కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను సోమవారం హబ్సిగూడలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి చేతులమీదుగా అందజేశారు. కార్యక్రమంలో కాప్రా మండల తహసీల్దార్ అనిత ఎస్తేర్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ఆనంద్, బీఆర్ఎస్ నాయకులు కాసం మహిపాల్‌రెడ్డి, రఘుపతిరెడ్డి, రవీందర్‌రెడ్డి, నర్సింహరెడ్డి, వంశీ, సర్వరాజ్, నాగిరెడ్డి, లోకేష్, గౌతమ్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే సుభాష్‌రెడ్డి

నందికంటి శ్రీధర్ గృహ నిర్బంధం



అల్వాల్: డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పంపిణీలో రాష్ట్ర ప్రభుత్వం మోసపూరిత, దాటవేత విధానానికి నిరసనగా సోమవారం టీపీసీసీ పిలుపు మేరకు జవహర్‌నగర్‌లోని డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను సందర్శించడానికి సిద్ధమైన మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందికంటి శ్రీధర్‌ను అల్వాల్ పోలీసులు గృహనిర్బంధం చేశారు.

విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టిన జీహెచ్ఎంసీ లారీ



మల్కాజిగిరి: జీహెచ్ఎంసీ నుంచి చెత్త తరలించే వాహనం సోమవారం మౌలాలి ఫ్లైఓవర్‌పై బీభత్సం సృష్టించింది. సోమవారం ఈసీఐఎల్ నుంచి తార్నాక వైపు వెళ్లే చెత్త తరలించే లారీ అదుపు తప్పి డివైడర్‌పై ఎక్కి విద్యుత్ స్తంభాలను ఢీకొట్టింది. డ్రైవర్లు మద్యం తాగి వాహనాలు నడుపుతుండటంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

మేడిపల్లి: వివిధ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ వాసులకు 26వ డివిజన్ కార్పొరేటర్ పప్పుల రాజేశ్వరిఅంజిరెడ్డి సీఎంఆర్ఎఫ్ నుంచి వైద్య ఖర్చుల నిమిత్తం జి.సులోచనకు రూ.లక్ష, జి.వేణుగోపాల్‌రావుకు రూ.లక్ష, సులోచనకు రూ.లక్ష చొప్పున చెక్కులను వారికి అందజేశారు.



చెక్కులను అందజేస్తున్న కార్పొరేటర్ పప్పుల రాజేశ్వరిఅంజిరెడ్డి

భారీ వర్షానికి జలమయమైన రోడ్లు



రామంతాపూర్: వివిధ బస్తీలు, కాలనీల్లో సోమవారం సాయంత్రం కురిసిన భారీ వర్షానికి రోడ్లన్నీ చెరువుల్లా మారాయి. ముఖ్యంగా లోతట్టు ప్రాంతాలైన నెహ్రూనగర్, ఇందిరానగర్, నేతాజీనగర్, రాజేంద్రనగర్, ఓల్డ్ రామంతాపూర్, శ్రీనివాసపురం, శ్రీనగర్‌కాలనీ, భరత్‌నగర్‌లో అంతర్గత రోడ్లు పూర్తిగా వర్షం నీరుతో నిండిపోయాయి. దీంతో వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

పీఆర్‌టీయూ సభ్యత్వ నమోదు

మల్కాజిగిరి: పీఆర్‌టీయూ ఉపాధ్యాయ సంఘం సభ్యత్వ నమోదును సోమవారం మల్కాజిగిరిలోని ప్రభుత్వ పాఠశాలల్లో జిల్లా అధ్యక్షుడు రామేశ్వర్‌గౌడ్ ప్రారంభించారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో పీఆర్‌టీయూ చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. ప్రభుత్వం పీఆర్సీ కమిటీని వేసి ఐఆర్ ప్రకటించాలని, ఆరోగ్యశ్రీ కార్డులు అన్ని ఆస్పత్రుల్లో చెల్లుబాటు అయ్యేలా చూడాలన్నారు. నాయకులు ఇబ్రహీం, ఆంజనేయులు గౌడ్, శ్రీనివాస్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



నియామకం



వీనస్ మేరీకి నియామక పత్రం అందజేస్తున్న లక్ష్మీ, నందికంటి శ్రీధర్

అల్వాల్: కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కాంగ్రెస్ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు నందికంటి శ్రీధర్ అన్నారు. అల్వాల్ సర్కిల్ ఏ- బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలిగా వీనస్ మేరీ నియమితులయ్యారు. ఈ మేరకు కాంగ్రెస్ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా మహిళా అధ్యక్షురాలు ఆర్. లక్ష్మీ, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నందికంటి శ్రీధర్ అల్వాల్‌లో వీనస్ మేరికి నియామక పత్రాన్ని అందజేశారు.

ఘనంగా ఫలహార బండి ఊరేగింపు



ఫలహార బండి ఊరేగింపులో రాగిడి లక్ష్మారెడ్డి

ఉప్పల్: చిలుకానగర్ డివిజన్‌లో నిర్వహించిన ఫలహార బండ్ల ఊరేగింపులో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రాగిడి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై యువకుల్లో జోష్ నింపారు. చిలుకానగర్ డివిజన్ కళ్యాణపురిలో భానుగౌడ్ ఆహ్వానం మేరకు హాజరైన రాగిడి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. స్థానికులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



విద్యార్థులకు బస్‌పాస్‌ల పంపిణీ



అల్వాల్: మంత్రి కేటీఆర్ జన్మదినం సందర్భంగా అల్వాల్‌లోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 130 మంది విద్యార్థులకు స్థానిక కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాస్‌రెడ్డి ఆర్టీసీ డిపో మేనేజర్ భవభూతితో కలిసి బస్‌పాస్‌లను పంపిణీ చేశారు. మేనేజన్ రాజశేఖర్, కేవీ రమణ, ఆనంద్, ఉదయ్, బలవంత్‌రెడ్డి, నాగేశ్వర్‌రావు, ప్రేమ్, దేవేందర్, కవిత, అరవింద్, సాయిరామ్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీమహంకాళీ పోచమ్మ ఆలయంలో రంగం



మౌలాలి: మౌలాలి డివిజన్ భరత్‌నగర్‌లోని శ్రీమహంకాళీ పోచమ్మ దేవాలయంలో సోమవారం రంగం నిర్వహించారు. అనురాధ భవిష్యవాణి చెప్పారు. కార్పొరేటర్ సునీతశేఖర్‌యాదవ్ హాజరయ్యారు. ఆలయ నిర్మాణానికి తన సహాయ సహకారాలు ఉంటాయని ఆమె తెలిపారు. ఆలయ కమిటీ చైర్మన్ రాజేష్‌యాదవ్, దుర్గేష్, సుధాకర్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

అన్‌లాక్ చేయకుండానే..

సాక్షి, సిటీబ్యూరో: ప్రముఖ కన్స్యూమర్ టెక్ కంపెనీ గ్లాన్స్ వినియోగదారులు గ్లాన్స్ స్మార్ట్ లాక్ స్క్రీన్‌ని కలిగి ఉంటే వారికి సెర్చ్, అన్‌లాక్ తదితర బటన్‌లు అవసరం ఉండదు. ఈ నేపథ్యంలోనే తార్నాక సహా పలుచోట్ల ఆ పదాల బటన్స్‌ను డస్ట్‌బిన్స్ దగ్గర ప్రదర్శించడం జరిగిందని సంస్థ ప్రతినిధులు తెలిపారు. గ్లాన్స్, స్మార్ట్‌ఫోన్ బ్రాండ్‌ల ఆపరేటింగ్ సిస్టమ్ ద్వారా అనుసంధానించిన ఈ ఫీచర్.. వినియోగదారు సమ్మతితో మాత్రమే యాక్టివేట్ చేస్తారని, వినియోగదారులు తమ ఫోన్‌లను అన్‌లాక్ చేయకుండానే ట్రెండింగ్ కంటెంట్‌ను చూడటం, గేమ్స్ ఆడటం షాపింగ్ చేయడం వంటివి చేయవచ్చని వారు వివరించారు.

ఉద్యోగులను బదిలీ చేయాలని వినతి



వినతిపత్రం అందజేస్తున్న ఉద్యోగ సంఘం నాయకులు

మల్కాజిగిరి: రాష్ట్ర విభజన తర్వాత ఏపీలో పని చేస్తున్న తెలంగాణ ఉద్యోగులను బదిలీ చేయడానికి సహకరించాలని ఉద్యోగుల సంఘం నాయకులు తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోషియేషన్ కార్యదర్శి సత్యనారాయణకు విజ్ఞప్తి చేశారు. సంఘం నాయకుడు డాక్టర్ ఆర్. శ్రీనివాస్ మాట్లాడుతూ రెండు రాష్ట్రాల ఉద్యోగుల బదిలీ అయ్యేందుకు సర్క్యులర్స్ జారీ చేశారని ఏపీ ఉద్యోగులను తీసుకోవడానికి సీఎం జగన్ సుముఖత వ్యక్తం చేశారని, తెలంగాణ సీఎం కేసీఆర్ ఆమోదం కోసం పెండింగ్‌లో ఉందన్నారు. బుచ్చయ్య, అంజయ్య, సూర్య, రామారావు ఉన్నారు.

‘డీపీఎస్’లో హరితహారం

సాక్షి, సిటీబ్యూరో: మంత్రి కేటీఆర్ పుట్టిన రోజును పురస్కరించుకుని సోమవారం మహేంద్రహిల్స్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో మంత్రి శ్రీనివాస్‌గౌడ్, ఫారెస్ట్ ఆఫీసర్ సలేహా అఫ్రోస్, చైర్మన్ మల్కా కొమరయ్య, సీఓఓ మల్కా యశస్వి, ప్రిన్సిపాల్ నందితా సుంకర, మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. విద్యార్థులు మొక్కలు నాటడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు తమవంతు సహకారం అందించాలని కోరారు.



అనాథ విద్యార్థులకు రెండేళ్లు చేయూత



మేడిపల్లి: రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ పిలుపు మేరకు గిఫ్ట్ ఏ స్మైల్‌లో భాగంగా సోమవారం చెరిష్ ఫౌండేషన్‌కు చెందిన 47 మంది అనాథ విద్యార్థుల చదువులకు రెండు సంవత్సరాల పాటు చేయూత అందిస్తానని పీర్జాదిగూడ మేయర్ జక్కా వెంకట్‌రెడ్డి అన్నారు. విద్యార్థులతో కలిసి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.

అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలి



ప్రజావాణిలో మేడ్చల్ జిల్లా కలెక్టర్‌కు విన్నవిస్తున్న రచ్చ కిషన్

మేడిపల్లి: ప్రభుత్వ స్థలాలను కాపాడాలని మేడిపల్లి మండల సీపీఐ కార్యదర్శి రచ్చ కిషన్ సోమవారం ప్రజావాణిలో మేడ్చల్ కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పర్వతాపూర్ సాయిప్రియ కాలనీలోని సర్వే నంబర్-1, 10, 11 సీలింగ్ భూమిలో సర్వే నంబర్ 5, 8, 9 వేసి రిజిస్ట్రేషన్ చేసుకున్నారన్నారు. దీంతో ఈ భూమి సీలింగ్ భూమి అని గతంలోనే కంచె వేశారు. కానీ జీఓ నంబర్-118 రావడంతో ఖాళీగా ఉన్న సీలింగ్ ప్లాట్లలో రాత్రికి రాత్రే అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయని మేడిపల్లి తాహసీల్దార్‌కు, మున్సిపల్ కమిషనర్‌కు ఇంటి నంబర్లను కేటాయించవద్దని, కరెంటు మీటర్లు ఇవ్వొద్దని విద్యుత్ ఎస్ఈకి ఫిర్యాదు చేశాం. కానీ ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరినట్లు చెప్పారు. కార్యక్రమంలో బీకేయూ మండల అధ్యక్షుడు భూతం ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.